సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం 22 నవంబర్ 2023 పేజీలు 8



# కాంగ్రెస్ వస్తే మాట మీద నిలబడదు..





**తెలంగాణ ఇచ్చి వెనక్కి తీసుకోవడమే నిదర్శనం..**

**తెలంగాణలో కేసీఆర్ చేతిలో పెడితే ఇక్కడే నిర్ణయాలు...**

**కాంగ్రెస్ వస్తే ఢిల్లీ చేతిలో కీలుబొమ్మలు..**

**రేషన్‌కార్డుల్లో గల్ఫ్‌కు వెళ్లిన వారి పేర్లు కొనసాగేలా చూస్తాం..**

**- కమ్మర్‌పల్లి మండలంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం..**

నిజామాబాద్, నవంబర్ 21 (సూర్యా న్యూస్) కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు మాట మీద నిలబడే రకం కాదని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను ఇచ్చి వెనక్కి తీసుకున్న ఆ పార్టీ గత చరిత్రే దీనికి నిదర్శనమని గుర్తు చేశారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్, కేసీ తాండా, కోనా సముందర్‌లలో ఆయన ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 24 గంటల్లోపే యూ టర్న్ తీసుకోవడంతో ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారన్నారు. అంత పెద్ద నిర్ణయాన్నే గంటల్లో వెనక్కి తీసుకున్న కాంగ్రెస్ చిన్న చిన్న విషయాలపై స్థిరమైన వైఖరిని కొనసాగించబోదన్నారు. కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన వారికి పింఛన్లు మంజూరు కావాలంటే ఇక్కడ కేసీఆర్ నిర్ణయం తీసుకుంటే సరిపోతుందన్నారు. అదే కాంగ్రెస్ వస్తే కొత్త బీడీ పీఎఫ్ పించన్ల మీద ఢిల్లీలో సోనియాగాంధీ నిర్ణయం తీసుకుంటే గానీ ఇక్కడి కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేరన్నారు. ఆలోచించి ఓటు వేస్తేనే రాజకీయాలకు విలువ ఉంటుందన్నారు. పనిచేసే వారికి ఓటు వేస్తే విలువైన రాజకీయాలు ప్రజలకు అందుతాయన్నారు. తాను సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా విన్నవించి సంఘ భవనాలకు మంజూరు చేయించిన ప్రొసీడింగులను పనికి రానివని మాట్లాడుతున్న వ్యక్తి సన్యాసి అని విమర్శించారు. ఆ మంజూరు పత్రాలతో ఇప్పటికిప్పుడు కూడా నిర్మాణపనులు ప్రారంభించుకోవచ్చన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారి పేర్లు రేషన్‌కార్డుల్లోంచి తొలగించి మూలంగా ఆ కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించామన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారు అక్కడ పని దొరికితే ఉన్నట్టు లేదంటే తిరిగిరావడమే లాంటి పరిస్తితులను గమనించి ఇక మీదట రేషన్‌కార్డుల్లోంచి వారి పేర్లను తొలగించే నిబంధనను ఎత్తివేసే ఆలోచన చేస్తున్నామన్నారు. కరెంటు కేసీఆర్, తాను రాకముందు ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో ప్రజల అనుభవంలోనే ఉందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, మరమ్మతు ఖర్చులకు డబ్బులు వసూలు చేయడం ఇప్పుడు లేవన్నారు. కరెంటు గతంలో ఎట్లా నాట్యం చేస్తే అట్ల నాట్యం ఆడే పరిస్థితి ఉండేదన్నారు. విపక్షాల నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. చెప్పుకోవడానికి వారు చేసిన అభివృద్ధి ఏమీ లేకనే తనపై అసత్య ఆరోపణలకు దిగు తున్నారని విమర్శించారు. తన దగ్గరికి వచ్చిన వారికి కడుపు నిండా అన్నం పెట్టి పంపిస్తానే కానీ.. రూపాయి లంచం అడిగిన చరిత్ర తనది కాదన్నారు. ప్రజలకు సైతం తనపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. గట్టుపొడిచిన వాగు కాలువ నీటిని ఎటువంటి ఇబ్బంది లేకుండా అందించే కృషి చేస్తానన్నారు. రెండు గ్రామాల్లో ప్రజలు కోరిన పలు సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు కావాల్సిన ఎంత పెద్ద పని అయినా సరే చేసే పెట్టే సత్తా ప్రశాంత్ రెడ్డికి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఉండే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఇక్కడే వేల్పూర్‌లో ఉండే మంత్రి ప్రశాంత్‌రెడ్డిని వదులుకొని ఢిల్లీ పార్టీలను తెచ్చుకుంటే తీవ్రంగా నష్టపోతామన్నారు. రాష్ట్రం బాగుకోసం బలంగా నిలబడే నాయకులు వీరు అని అన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో సైనికుడిగా ఉన్న కేసీయారే శ్రీరామ రక్ష అన్నారు. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన మాజీ హెూం మంత్రి చిదంబరం ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటు పై కాంగ్రెస్ పార్టీ యూ టర్న్ తీసుకోవడం వల్ల ఎందరో విద్యార్థులు, యువకులు బలిదానాలు చేసుకోవాల్సి వచ్చినందుకు క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. మంత్రికి ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. కోన సముందర్‌లో మాదిగ దండోరా యువత సభ్యులు ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తరలి వచ్చి మంత్రి ఘనంగా స్వాగతం పలికారు.

# బీఆరెస్ పాలనలో అవినీతి పెరిగిపోయింది





**బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్, నవంబర్ 21 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లో 45 వ డివిజన్ లో ని హనుమాన్ మందిరం నుంచి బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ బీఆరెస్ పాలనా లో అవినీతి తారస్తాయి కి చేరింది అని అన్నారు బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి నినాదం తోనే ముందుకు వెళ్తుంది అన్నారు నగరం లో కొత్త రేషన్ కార్డులు ఒకటి కూడ మంజూరు చేయకపోవడం మీ దౌర్భాగ్యనికి నిదర్శనం అన్నారు కేంద్రంలో అవాస్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తామని అన్నారు కట్టిన ఇండ్లని కూడా ఇప్పటిదాక ఒక్క ఇంటి ని కూడా అందచేయలేదని అన్నారు నగరం లో %మీఋా% తీరు ప్రజలు గమనిస్తున్నారని ఎలా సంగనాంపలో వాళ్లకు తెలుసు అన్నారు కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ కామారెడ్డి లో ప్రజలు సంగణంపితే దారి లేక ఇక్కడిదాకా వచ్చాడు షబ్బీర్ అలీ హిందువుల గురించి ఎం చేశాడో ప్రజలకు తెలుసు నిజామాబాదు ప్రజలు ప్రశాంతత వాతావరణన్ని కోరుకుంటుంది ఈ రెండు పార్టీలకు నగర ప్రజలు బుద్ధి చేప్తారు ఈ కార్యక్రమం లో 45 డివిజన్ నాయకులు బొబ్బిలి వేణు, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య లింగం, న్యాలం రాజు, నాగోళ్ళ లక్ష్మి నారాయణ,మెట్టు విజయ్,సుక్క మధు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తా..

**నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వం...**

**కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ...**



నిజామాబాద్ ,నవంబర్ 21 (సూర్య న్యూస్)నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తా అని నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. మంగళవారం నిజామాబాద్ పట్టణంలోని వర్ని రోడ్ సాయినగర్ నాయి బ్రాహ్మణ సంఘంలో ఆత్మీయ సమ్మేళనం. నిర్వహించిననిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ అలి షబ్బీర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ సముదాయాలకు ఉచితంగా కరెంటు ఇస్తానని మీకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకుంటానని మాట తప్పి బిసి బందు ఇస్తానని మీ దుకాణాలు బందు చేసుకునే పరిస్థితి

మిగతా 2వ పేజీ లో...

## నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తా..



తీసుకొచ్చాడుకార్పొరేట్ సంస్థల నుండి మీ కులవృత్తికి ముప్పు ఏర్పడిందికార్పొరేట్ సంస్థలతో కొమ్ముకై పేదలైన మీ కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నాడుమీలో ఎవరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు బీసీ బందులో 30% కమిషన్ అది కూడా వారి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారుకాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీ అందరిని ఆదుకుంటుంది.కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మీ సమస్యలను నెరవేర్చుకోండిసోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అమలు చేసాంప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీఇంట్లో అర్హులైన వారందరికీ పెన్షన్లుపెళ్లయిన ఆడపడుచులకు 2500 చేయూతమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం500 రూపాయలకే గ్యాస్ సిలిండర్మరెన్నో పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతాం

## కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం



నిజామాబాద్,నవంబర్21(సూర్య న్యూస్) నిజామాబాద్ రైస్ మిల్ ఫిట్టర్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తనకు మద్దతు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూపేదల కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు సిపిఐ ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు నాకు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారంలో రావడానికి కమ్యూనిస్టు పార్టీల మద్దతు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలు నియంత పాలనపై కలిసి పోరాటం చేద్దాం ఇటు రాష్ట్రంలో అటు దేశంలో ఉన్న ప్రభుత్వాల నుండి విముక్తి కలిపిద్దం అన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేసి చూపిస్తా...





### జీవన్ రెడ్డి చేసింది ఏమీ లేదు.. చూపులకు మాత్రమే డబుల్ బెడ్ ఇండ్లు...... అందని బిసి, మైనారిటీ బందు పథకాలు.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి.

ఆర్మూర్ నవంబర్ 21 (సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడడంతో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తమదైన శైలిలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదివారం రోజున పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో పాల్గొని తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ డైసిన్ వైస్ చైర్మన్ రెవరెండ్ విన్సన్, ఆర్మూర్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. అదేవిధంగా గ్రామ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని కోరుతున్నాడు. అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని వినయ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అందించడంతో పాటు, విద్య, వైద్యం ఉద్యోగం వంటివి అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో అధికార టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. కేవలం గొప్పలు చెప్పుకోవడం తప్ప మిగిలింది ఏమి లేదన్నారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొంత మేరకు జరిగినప్పటికీ లబ్ధిదారులకు అందించడంలో విఫలమయ్యారని విమర్శించాడు. జీవన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా బీసీ, ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ లకు బందు పథకాలను అందించలేకపోయాడని అన్నారు. సొంత లాభం కోసం ఎమ్మెల్యే పదవి అడ్డం పెట్టుకొని హార్థికంగా ఎదిగాడని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పిస్తే భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొల్సి వస్తుందని ఆయన ప్రజలను అవగాహన కల్పించారు. ఆర్మూర్ ప్రాంతంలో రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్న జీవన్ రెడ్డి ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. ప్రజలను నయాన భయాన పెట్టి కోట్లు దండుకోవాలని చూస్తున్నాడని వినయ్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పై తీవ్ర విమర్శ చేశారు.పక్కా లోకల్.....నేను పక్క లోకల్ అన్న చందంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు వినయ్ కుమార్ రెడ్డి. ఆర్మూర్ నియోజకవర్గం ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకుంటూ తనదైన శైలిలో ప్రచారం ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తులు ఎవరూ ఎమ్మెల్యే కాలేదని, నేను స్థానికుడినంటూ చమత్కరించడంతో ఓటర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. వినూత్న రీతిలో ప్రచారం చేపట్టి తిరగడం చూపరులను ఆకట్టుకుంటుంది. సోమవారం నియోజకవర్గంలోని మాకు మండలంలో గుర్రంపై. కూర్చుని ప్రచారం నిర్వహించారు.

# నగరంలో బిగాల గణేష్ ఎన్నికల ప్రచారం.





ఇందూరు, నవంబర్ 21 (సూర్య న్యూస్)9 మరియు 10 డివిజన్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల మరియు బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ. గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాలబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల మరియు బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ. గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల 9 మరియు 10 డివిజన్ లలోని సాయి నగర్,ఇంద్ర పూర్,సంతోష్ నగర్, నాగారం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,9వ డివిజన్ కార్పొరేటర్ సాధు సాయి వర్ధన్,10వ డివిజన్ కార్పొరేటర్ బొడిగం కోమల్ నరేష్, దండు శేఖర్, కర్ణ వర్ధన్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.లి

# ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఇండిపెండెంట్ అభ్యర్థి కళా శ్రీనివాస్.

నిజామాబాద్, నవంబర్ 21(సూర్య న్యూస్)నిజామాబాద్ రూలర్ నుండి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి కళా శ్రీనివాస్ ఇంటింటికి తిరుగుతూ గ్యాస్ సిలిండర్ గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.మంగళవారం నిజామాబాద్ రురల్ అభ్యర్థి కళా శ్రీనివాస్ నిన్న మాదవ నగర్,పాంగ్రా,ఆర్య నగర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఎన్నికల సంఘం తనకు కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెలుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు..






## పూరి గుడిసెలు దగ్ధం





బీబీపేట్ ( సూర్య న్యూస్) మండలం లోని మందాపూర్ గ్రామంలోని మంగళవారం నాడు ప్రమాదమస్తు కారణంగా నాలుగు పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. హుటా హుటిన సమాచారం తెలిసిన వెంటనే తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించి బాధిత కుటుంబాలను ఓదార్చి తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి 25 వేలరూపాయయాలు ఆర్థిక సాయంఅందించారు. అంతేకాక పది రోజులు వ్యవధిలోనే కొత్త గృహాలు నిర్మాణం కోసం పని ప్రారంభం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఛల్లాపురం వెంకట్ గౌడ్ , మండల ఎంపీపీ బాలమణి ,వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, మరియు ప్రజా ప్రతినిదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



బీబీపేట ( సూర్య న్యూస్ )మండలంలోని అన్ని గ్రామాలలో కామారెడ్డి నియోజకవర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా రాష్ట్రం గత 60 సంవత్సరాల నుండి అభివృద్ధిని ప్రస్తుత 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వస్తున్న పథకాలను తెలుపుతూ టిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని మండల కేంద్రంతోపాటు యాడారం, ఇస్సానగర్, శివారు రామ్ రెడ్డి పల్లి,కోనాపూర్, ఉప్పరపల్లి,మహమ్మదాపూర్,జనగామ ,మల్కాపూర్ శేరిబిపేట గ్రామాలలో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుద్దెల ప్రసాద్, కో ఆప్షన్ మెంబెర్ అసిఫ్, తంగడపల్లి కాషా రాముగౌడ్, అర్వపల్లి రాజేందర్, బోడ మురళి, అరికెల నందు, ఎక్కడ గారి మంజుల పాల్గొన్నారు.

# మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌పార్టీలో,చేరిన యువకులు...





వేల్పూర్ ,నవంబర్ 21 (సూర్య న్యూస్)కేసీఆర్ జనరంజక పాలన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి లో భాగస్వామ్యం కావడానికి బిఆర్ఎస్‌పార్టీలో చేరిన వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు ..వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి...వివిధ పార్టీల నుండి పార్టీలో చేరినవారు..ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ ,బిజెపి నుండి రమేష్ నాయక్ (కాంగ్రెస్),మంగ్య నాయక్, శివకుమార్ నాయక్,రాజేష్ నాయక్,భీమా నాయక్,మోహన్ నాయక్,హరీష్,తిరుపతి(బిజెపి) ,గంగాధర్,శ్రీనివాస్, కె.గంగాధర్ తదితరులు చేరిక..బడా భీంగల్ గ్రామం నుండి గౌడ సంఘం సభ్యులు మరియు యువజన సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరికవేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామం కాంగ్రెస్ నుండి రిక్క రాజన్న,బన్న రంజిత్ మరియు గుట్ట వడ్డెర కాలనీ ప్రభాకర్ కాంగ్రెస్ నుండి మరియు కార్యకర్తలు చేరికధర్మోరా గ్రామం నుండి బిజెపి రాష్ట్ర మోర్చా సభ్యులు మరియు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు దేగామ్ రాజేశ్వర్,యేలేటి మహిపాల్ మరియు ఆబ్కా ధర్మయ్య కాంగ్రెస్ నుండి చేరిక

ముప్కాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి మైనారిటీ సీనియర్ నాయకులు మూకీద్ మరియు కార్యకర్తలు పార్టీలో చేరిక..

ఏకగ్రీవం తీర్మానం

బాల్కొండ నియోజకవర్గ భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామ గూండ్ల సంఘం సభ్యులు అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసి ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మాణం చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే గ్యారంటీ పథకాలు ఇంటింటికి అందుతాయి



బాన్సువాడ టౌన్, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): ఈ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు ఇంటింటికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బాన్సువాడ మండలంలోని ఇబ్రాహీంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వుద్దెర హన్మండ్లు, విఠల్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఇబ్రాహీంపేట్ తాండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి పెద్దసాయిలు, వెంకట్‌రెడ్డి, బాగారెడ్డి, జి.బస్వయ్య, సాయిలు, మంత్రి దత్తు, బర్మల రాములు తదితరులు పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన హన్మంత్‌షిండే

నిజాంసాగర్, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): నిజాంసాగర్ మండలంలోని మాగి, మల్లూర్, సుల్తాన్‌నగర్, నిజాంసాగర్ తదితర గ్రామాలలో మంగళవారం జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజానికంపై ఎనలేని ప్రేమ ఉందని, ముఖ్యంగా వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తనతో మాట్లాడి అభివృద్ధి గురించి తెలుసుకుంటారన్నారు. అందులో భాగంగా నిజాంసాగర్ మండలానికి దళితబంధు, నాగమడుగు ప్రాజెక్టు, బ్రిడ్జిలు, సీసీరోడ్లు, బీటీ రోడ్లు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారని, తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ



అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న మరిన్ని సంక్షేమాభివృద్ధి పథకాలను గురించి వివరించారు. నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని హన్మంత్‌షిండే ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దఫేదర్‌రాజు, దుర్గారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నిజాంసాగర్, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో మండలంలోని నర్వ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఎర మల్లన్న, గూల పెద్ద అంజయ్య, గూల సాయిలు, గూల సంతోష్, జి.నరేష్, తుర్క యూసుఫ్, కొండాపురం వెంకటి, గొల్ల గణేష్, సీ.హెచ్ అర్జున్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి లక్ష్మీకాంతారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనను ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అబివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలు, ఆయా పార్టీల



నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లయ్యగారి ఆకాష్, భూమాగౌడ్, తోట రాజు, నందు, కాశీరాం, మురళి, గంగి నారాయణ, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అభ్యర్థి యెండలను గెలిపించండి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని బిజెపి నేతలు కోరారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలలో, డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు యెండల లక్ష్మీనారాయణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బాన్సువాడలో అధికార పార్టీ నాయకుల అరాచకాలు, అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే నీతి, నిజాయితీపరుడ్కైన బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మి నారాయణకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అసల్కైన నిరుపేదలకు డబుల్ ఇండ్లను కట్టబెట్టామని గొప్పలు చెబుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి కేవలం తన అనుచరులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టబెట్టారని వారు ఆరోపించారు. ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని. కానీ కేవలం బిజెపి నాయకులను అడ్డుకోవడం ద్వారా తాము గెలుస్తామని పైశాచిక ఆనందం పొందుతున్నారని బీఆర్ఎస్ నాయకులపై వారు మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కాపీ కొడుతుందని, కేంద్ర ప్రభుత్వ నిధులను బీఆర్ఎస్ పక్కదారి పాటిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రాన్ని బంగారు కుటుంబంగా మారుస్తునని చెప్పి తన కుటుంబాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు కుటుంబంగా మార్చుకున్నారన్నారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేయడానికి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని సూచించారు. గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపికి అవకాశం ఇచ్చి ప్రజాస్వామ్య పాలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్సపల్లి సాయిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుడుగుట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిధుర సాయిలు, డాకయ్య, పట్టణ కార్యదర్శి కోణాల గంగారెడ్డి, రాజాసింగ్, కొండని గంగారాం, రీతుసింగ్, గోపాల్, చీకట్ల రాజు, తుప్తీప్రసాద్, భాస్కర్‌రెడ్డి, శివశంకర్, అశ్విన్, విశాల్, శ్యామ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నిజాంసాగర్, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో మండలంలోని నర్వ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఎర మల్లన్న, గూల పెద్ద అంజయ్య, గూల సాయిలు, గూల సంతోష్, జి.నరేష్, తుర్క యూసుఫ్, కొండాపురం వెంకటి, గొల్ల గణేష్, సీ.హెచ్ అర్జున్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి లక్ష్మీకాంతారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనను ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అబివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లయ్యగారి ఆకాష్, భూమాగౌడ్, తోట రాజు, నందు, కాశీరాం, మురళి, గంగి నారాయణ, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నిజాంసాగర్, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో మండలంలోని నర్వ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఎర మల్లన్న, గూల పెద్ద అంజయ్య, గూల సాయిలు, గూల సంతోష్, జి.నరేష్, తుర్క యూసుఫ్, కొండాపురం వెంకటి, గొల్ల గణేష్, సీ.హెచ్ అర్జున్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి లక్ష్మీకాంతారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనను ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అబివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లయ్యగారి ఆకాష్, భూమాగౌడ్, తోట రాజు, నందు, కాశీరాం, మురళి, గంగి నారాయణ, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రచారం జోరు పెంచిన పార్టీలు



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ప్రతి గ్రామంలోనూ ఆయా పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచి తమ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం వర్ని మండలంలోని కూనిపూర్ గ్రామంలో వర్ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఏనుగు రవీందర్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గోవుర్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రాంచందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నారా గౌడ్, కురుమ గిరయ్య, సాయికుమార్, రవి, బుజ్జి, సాయిలు, ప్యాట్ల కృష్ణ, గిరిశంకర్, రామయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆ పార్టీ నేతలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలో కాంగ్రెస్ నేతలు ప్రచారం నిర్వహించారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతలు తెలియజేసుకోవాలంటే పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ హామీలు ప్రజా యోగకరంగా ఉన్నాయని ఓటర్లకు వివరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా కాంగ్రెస్ గెలవాలన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డినీ గెలిపించాలని వారు ఓటర్లకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాసానీ రవీందర్‌రెడ్డి, మాసాని అశోక్‌రెడ్డి, బిట్టు గంగారం, చింతల సాయిలు, బి. గంగారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి మార్గంకు కేరాఫ్ అక్షయ ఇన్స్టిట్యూట్



కామారెడ్డి, నవంబర్ 21, సూర్య :ఉపాధి మార్గంకు కేరాఫ్ అక్షయ ఇన్స్టిట్యూట్ అని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ 8 వార్డ్ మెంబెర్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో శిక్షణ ముగిసిన మహిళలకు టైలరింగ్ సర్టిఫికెట్స్ అందజేసి మాట్లాడారు.మహిళలు ఆర్ధికంగా ఎదిగేందుకు అక్షయ సంస్థ కృషి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.గ్రామీణ ప్రాంత మహిళలు పట్టణాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా గ్రామంలోనే శిక్షణ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కంప్యూటర్ శిక్షణతో పాటు గ్రామాల్లో ఉన్న మహిళల నైపుణ్యత ను వెలికి తీసేందుకు గ్రామ గ్రామాన వెళ్లి అక్షయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శీలం భూపాల్ చేసినా సేవలను ప్రతి ఒక్కరు మరువలేరన్నారు.గ్రామంలోని మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని, తమ గ్రామంలో మహిళల అభివృద్ధి కోసం మగ్గం టైలర్,బ్యూటీ పార్లర్ నేర్పించాలని అక్షయ సంస్థ డైరెక్టర్ భూపాల్ దృష్టికి వార్డ్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ త్వరలోనే గ్రామంలో బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్ మహిళల అభ్యున్నతి కోసం త్వరలో సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అక్షయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భూపాల్,టైలర్ శిక్షణ ఉపాధ్యాయురాలు ఆప్ష, సౌందర్య లతో పాటు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు వీర మహేందర్, ఆర్.ఎం.పి ఆకుల ఆంజనేయులు, గ్రామపంచాయతీ కారోబార్ భూపతి లతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి బి అర్ ఎస్ లో చేరిన రాజారెడ్డి.

ఇందూరు, నవంబర్ 21( సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం కొండూరు గ్రామానికి చేందిన ఇల్టాప్ రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బి అర్ ఎస్ లో చేరారు. ఆయనకు రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ బి అర్ ఎస్ యువ నాయకులు నర్మాల సుదర్శన్ రెడ్డి, రొండ్ల నరేందర్ రెడ్డి, చెల్లము లింబారెడ్డి తదితరులు వున్నారు.

### భూ కబ్జా నిరూపిస్తే నా ఆస్థి రాసిస్తా.

### - బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సవాల్




నిజామాబాద్, నవంబర్ 21( సూర్య న్యూస్)తన పై భూ కబ్జా ఆరోపణలు అవాస్తవమని అన్నారు నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా.ఒక్క గజం కబ్జా చేసినట్లు నిరూపిస్తే 10 రేట్లు తన ఆస్తి రాసిస్తానని ప్రకటించారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని స్పష్టం చేశారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు...ప్రజా సేవలో తరిస్తోన్న తాను ప్రజలక మరింత సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తనపై ఒక్క అవినీతి ఆరోపణలు లేవని అన్నారు...2014 లో ఓడిపోయినా బీజేపీ లోనే ఉన్నానని పార్టీ పటిష్టత కోసం పనిచేశానని చెప్పారు.అర్బన్ ఎమ్మెల్యే గా గెలిపిస్తే నగరంలో జరిగిన అవినీతి అక్రమాలకు బయట పెడతాననికబ్జా భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేస్తానని అన్నారు.కమిషన్లు లేని అభివృద్ధి పనులు చేపడతానని కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెస్తానని చెప్పారు.పేదలకు ఉచిత వైద్యం విద్యా సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

### బి.ఆర్.ఎస్ కొనసాగుతున్న వలసల పర్వం...

### అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులవుతున్న ప్రజలు...

### బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన గూడ్స్ యూనియన్

### ప్రెసిడెంట్ మోయిన్...







నిజామాబాద్,నవంబర్21(సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో నిజామాబాద్ గూడ్స్ యూనియన్ అధ్యక్షులు మోయిన్ మరియు సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సూదం రవి చందర్, దండు శేఖర్, సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బాగా ఆలోచించి చేసి ఓటు వేయాలి







### .. ఎన్నికల ప్రచారంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): ప్రజలు తమ విలువైన ఓటు హక్కును బాగా ఆలోచించి తమకు న్యాయం చేస్తారు, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారు అనుకున్న అభ్యర్థికే వేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా మండలంలోని తిమ్మాపూర్, చింతకుంట, గోవ్వూరు, చేనెంబర్ తాండా, మోస్రా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పోచారం ప్రజలకు వివరించారు. గ్రామాలలో పోచారం సమక్షంలో కాంగ్రెస్, బిజెపి ల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజ్వాతినిధులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ప్రచార సభలలో పోచారం మాట్లాడుతూ. పాలిచ్చే గేదెకు గడ్డి వేస్తే పాలు ఇస్తుంది. పొడిచే దున్నపోతు కు గడ్డి వేస్తే పొడుస్తుంది. అదేవిధంగా మంచి చేసే వారికి ఓటు వేస్తే సేవ చేస్తారు. చెడు చేసే వారికి ఓటు వేస్తే దోచుకుంటారన్నారు. గత ఎన్నికలలో మీరు ఓటు వేసి నన్ను గెలిపించినందుకు మీకు సేవ చేస్తున్నాను. మీరు అడిగిన పనులన్నీ చేసాను. ఎక్కడి నుంచో వచ్చి పగటి వేషాలు వేసే వారికి నియోజకవర్గంలో ఏమి తెలియదు. స్థానికుల కష్టాలు, అవసరాలు వాళ్ళకు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి గతంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏంపని చేయలేదు. అందుకే ప్రజలు చిత్తుగా ఓడిరచారన్నారు. ఏనుగు రవీందర్‌రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇల్లు ఒక్కటి కూడా కట్టించలేదు. గ్రామాలలో ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. పైగా పనుల గురించి ఎవ్వరైనా అడిగితే వాళ్ళపై కేసులు పెట్టి హింసించిన దుర్మార్గుడు, శాడిస్టు అన్నారు. ఆయన స్వగ్రామం ఎర్రపాడులో దళితుల భూములు ఆక్రమించి ప్రభుత్వ భూములలో ఫాం హౌజ్ కట్టుకున్నాడన్నారు. బాన్సువాడ నియోజకవర్గ బిజెపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించండి. నేను ఇక్కడి వాడిని, మీతో పాటు స్థానికుడిని, ఇక్కడే పుట్టిన, ఇక్కడే పెరిగిన, చస్తే నా కట్టే కూడా ఇక్కడే కాలుతుందని పోచారం పేర్కొన్నారు. గత పదేళ్ళలో ప్రజలు అడిగిన ప్రతి పనికి నిధులు మంజూరు చేశాను. రాబోయే ప్రభుత్వంలో ఇంకా మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 30 న జరిగే పోలింగ్‌లో మీరందరూ కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పోచారం రవీందర్‌రెడ్డి, బద్యానాయక్, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ప్రచారం... భారీగా హాజరైన జనం





ఎడపల్లి, నవంబర్ 21(సూర్య న్యూస్)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎడపల్లి మండలంలో ఆయన పర్యటించి ప్రచారంచేశారు.ఈమేరకు జాన్కంపేట్,ఎమ్మెస్సి ఫారం, బ్రాహ్మణపల్లి, ,జైతపూర్ గ్రామాల్లో మహిళలతో,కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆరెస్ పార్టీ ఇండ్లు ఇస్తాం, ఇంటికో ఉద్యోగం ఇస్తాం అంటూ నోటికొచ్చినట్లు వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకపోవడమే కాకుండా భూములను కబ్జాలు చేసారని, ఇసుక మొరం అమ్ముకొంటున్నారని ఆరోపించారు.జాన్కంపేట్ గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన 67మంది బాధిత కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని అటు కవిత, ఇటు షకీల్ అబద్దపు హామీలిచ్చి వారిని రోడ్డుపాలు చేసారని 9ఏండ్లు అయినా ఒక్కరికంటే ఒక్కరికి గజం స్థలం ఇవ్వలేదని మండిపడ్డారు. అలాగే దళితులకు సంబదించిన భూములను అటవీ శాఖ పరిధి అంటూ ఉన్న భూములను లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆరెస్ ప్రభుత్వం హయాంలో ఎవరికి ఇండ్లు రాలేదని, భూములు పంచలేదని అన్నారు.ప్రజలు బిఆరెస్ జోష్ లో నుండి బయటకు రావాలని అన్నారు. ఓటనేది ఓ ఆయుదమని ఇలాటి పనిచేయని ప్రభుత్వాలను ఆ ఆయుదంతో బుద్ది చెప్పాలని అన్నారు. బిఆరెస్ అరాచకాలను దృష్టిలో పెట్టుకొని మరో ఐదేండ్లు కష్టపడకూడదని అనుకొంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తక్షణమే6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహెర్ బిన్ హందాన్, పులి శ్రీనివాస్, బిళ్ళ రామ్మోహన్,రాధా కిషన్ గౌడ్,విజయ్ గౌడ్, రాంగోపాల్ రెడ్డి, జహీరొద్దీన్, కిషోర్, తాహెర్, లక్ష్మణ్, నారాయణ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ బలహీనవర్గాల సంక్షేమ పార్టీ

## .. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ పార్టీ అని, రైతు సంక్షేమ కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని తగిలేపల్లి, పొట్టిగుట్ట తండా, కోటయ్య క్యాంప్, అంబం, అక్బర్‌నగర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. తగిలేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ చేరగా వారికి ఏనుగు రవీందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన ప్రచార సభలలో ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలు నియోజకవర్గంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచే బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి బహుమతిగా ఇద్దామన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి కెసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు రాగానే ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిట్టా అన్నారు. గ్రామాలలో అధికార పార్టీ నాయకుల అరాచకాలు ప్రజలపై ఎక్కువ కావడంతో ప్రజలు తిరుగుబాటు అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు 2500, గ్యాస్ సిలిండర్ 500, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు పండిరచిన వరి పంటకు 500 బోనస్ ధర కల్పిస్తూ కౌలు రైతులకు 12000, ఆసరా పెన్షన్లు నాలుగువేల రూపాయలు, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షలు, ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు, కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు తీర్మానాల పేరిట కొత్త గ్రామాలకు తెరలేపారని కేవలం తన స్వార్థ కుటుంబ రాజకీయాల కోసమే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను పార్టీ నుండి పంపి కేవలం కుటుంబ పాలన సాగిస్తున్నారని గడీల పాలన సాగనంపెందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. వర్ని మండలంలోని గుంటూరు క్యాంప్, చిలుక తండా, గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి, ఎలమంచిలి శ్రీనివాసరావు, వర్ని మండల అధ్యక్షుడు సురేష్ బాబా, అరుణ్, బుజ్జి , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డను అడుగుతున్న మరోసారి ఆశీర్వదించండి...

భీమ్‌గల్ , నవంబర్ 21 ( సూర్యన్యూస్ ).బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన తన భర్త వేముల ప్రశాంత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆడబిడ్డగా వచ్చి అడుగుతున్నానని వేముల నీరజ రెడ్డి కోరారు. మంగళవారం వేముల ప్రశాంత్ రెడ్డి సతీమణి భీమ్‌గల్ పట్టణం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ఓటు అభ్యర్థించారు. భీమ్‌గల్ పట్టణ ప్రజలు అన్ని ఎన్నికల్లో ప్రశాంత్ రెడ్డికి అండగా నిలిచి మెజారిటీ అందించారని, ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. గతంలో ఉన్న అభివృద్ధి తన భర్త చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని కోరారు. ఈ సారి ఎమ్మెల్యే గా గెలిస్తే తానే మహిళల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

# మార్పు కావాలంటే బీజేపీని గెలిపించండి





## ..... బిజెపి అభ్యర్థి యెండల

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 21(సూర్య మేజర్‌న్యూస్): ప్రజల జీవితాల్లో మార్పు, వెలుగులు రావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని బాన్సువాడ బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ అన్నారు.

మంగళవారం నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి, బొమ్మందేవ్‌పల్లి, బీర్కూరు మండలంలోని బైరాపూర్, తిమ్మాపూర్, పోతంగల్ మండలంలోని ఆయా గ్రామాలలో బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలలో ఆయన మాట్లాడుతూ దేశంలో కరోనా మహమ్మారితో ప్రజలు అల్లాడుతుంటే వారికి ఆసరాగా ఉండేందుకు ప్రతి ఒక్కరికి 10 కిలోల రేషన్ బియ్యం 36 నెలల పాటు కేంద్రం అందించిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ రేషన్ బియ్యం తానే అందిస్తున్నట్లు గొప్పలు చెబుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకువస్తారని ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించడం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసి, నిరుద్యోగ యువతతో బారాస ప్రభుత్వం పేపర్ లీకేజీ వల్ల నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారంగా తయారైందని, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి ఓట్లు దండుకునేందుకు మరోసారి ప్రజలను మోసం చేయడానికి ముందుకు వచ్చారన్నారు. ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వాలను చూశారని ఒకసారి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వరి ధాన్యానికి క్వింటాలుకు 3100 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులకు ఎరువుల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ ఎరువులను రైతులకు అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిధుల ద్వారా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామం, హరితహారం, సీసీ రోడ్డు, ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు పండిరచిన పంటలకు ఎమ్మెస్పీ ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలను తన పథకాలుగా చెప్పుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. రైతులకు అందించే ఎరువులపై ఎకరాకు 26వేల రూపాయల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన రైతులకు సూచించారు. బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నిజమైన లబ్ధిదారులకు కాకుండా కేవలం తన అనుచరులకు కార్యకర్తలకు డబ్బులు కట్టబెట్టిన ఘనత పోచారం శ్రీనివాస్ ఋడ్డికి దక్కుతుందన్నారు. పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటివరకు ఇండ్ల పట్టాలు ఎందుకు అందివ్వలేదని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కిందనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరయ్యాయని, పట్టాలు ఇస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లు ప్రజలకు తెలుస్తుందని పోచారం శ్రీనివాస్‌రెడ్డి భయపడుతున్నారన్నారు. తాను బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలవగానే మొదట అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అందజేస్తానని, అలాగే నియోజకవర్గంలో 20వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభలు ఏర్పాటు చేసి నిజమైన పేదవారికి ఇండ్లను ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ పాలన చూశారని ఒకసారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సుగుణ, వర్ని మండల అధ్యక్షుడు ప్రకాష్, బిజెపి నాయకులు కృష్ణంరాజు, శివశంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ రైతు రాజ్యం కొరకు బిజెపిని గెలిపించండి





నిజామాబాద్, నవంబర్ 21( సూర్య న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో నిజమైన రైతు రాజ్యం కావాలంటే బీజేపీని గెలిపించాలని, నరేంద్ర మోడీ అన్ని వర్గాల వారిని ఆదుకునే నాయకుడని అందుకే బిజెపిని రాష్ట్రంలో గెలిపించాలని బాన్సువాడ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ అన్నారు.

మంగళవారం నాడు పోతంగల్ జలపల్లి గ్రామం నందు ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వరి ధాన్యం పండించే రైతులకు కనీసం మద్దతు ధర కల్పించలేని ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అని ,అదే రాష్ట్రంలో బిజెపిని గెలిపించినట్లైతే 3160 రూపాయలకు వరి ధాన్యం మద్దతు ధర ను నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో

ఇవ్వగలమని అన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రైతుకు ఇన్ ఫుట్ ఫుట్ సబ్సిడీ గా ప్రతి డీఏపీ బస్తా పై 2160 రూపాయలు అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులపై సుమారు 1000 రూపాయల పైబడి సబ్సిడీస్తుందని దీంతో రైతు పక్షంగా ఒక ఎకరాకి మూడు కట్టలు వాడే పరిస్థితుల్లో 9000 రూపాయలు నరేంద్ర మోడీ కల్పిస్తున్న ఇన్ పుట్ సబ్సిడీ ని ఇస్తున్నాము అని తెలియజేశారు. అంతేకాకుండా రైతుబంధు పేరుతో మిగతా అన్ని నిత్యవసర వస్తువులను పెంచి ప్రజలను దగాపరుస్తున్నారని, కానీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు, కరోనా సమయంలో ఉచిత 10 కేజీల బియ్యం తల ఒక్కరికి ,అంతేకాకుండా ఉచిత కరోనాటికాలను, ప్రస్తుతము ప్రతి ఒక్కరికి ఐదు కిలోలు, మరియు ఆరు కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకమేనని అన్నారు. ఈ సందర్భంగా జల్లపల్లి ప్రజానీకం ఎండల లక్ష్మీనారాయణకు హారతిపట్టి తమ గ్రామానికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యదర్శి ఓ బి సి నాయకులు లక్ష్మయ్య దళిత మర్చ నాయకులు రాజారాం మరియు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహిళల కొరకు మహాలక్ష్మీ పథకం : దీప్తి రెడ్డి



భీమ్‌గల్ ,నవంబర్ 21 (సూర్య న్యూస్)కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే మహిళల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయడం జరుగుతుందని ముత్యాల దీప్తి రెడ్డి తెలిపారు. మంగళవారం భీమ్‌గల్ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తన భర్త ముత్యాల సునిల్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటి గుమ్మం తట్టారు. ఆడబిడ్డలకు కుంకుమ పెట్టి తన భర్త ముత్యాల సునిల్ కుమార్ కు ఎమ్మెల్యే గా ఈ సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలు తమ పనులను చేసుకునేందుకు నాయకుల చుట్టూ తిరిగే పని ఉండదని తెలిపారు. మోర్తాడ్ ప్రజానిలయం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పుడు తెరిచే ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏక కాలంలో రూ రెండు లక్షలు రుణమాఫీ చేస్తుందని చెప్పారు. ఆడబిడ్డలకు సిలిండర్ ధరను తగ్గించి కేవలం 500 లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ 15000, భూమి లేని రైతులకు ఏడాదికి రూ 12000 చెల్లించడం, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ పథకం ద్వార ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణం కొరకు రూ 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చేయూత ద్వారా నెలకు పింఛన్ 4000, 10 లక్షల ఆరోగ్య బీమా, యువవికాసం పథకం లో స్టూడెంట్స్ కి 5 లక్షలు ఇస్తామన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పించడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. పసుపునకు రూ 12 నుండి 15 వేయిల మద్దతు ధర చెల్లించడం ధ్యేయం అని చెప్పారు. గత తొమ్మిది ఏండ్లుగా నియోజకవర్గం లో జరిగిన లొసుగులను ప్రజలకు వివరించారు. అవినీతి లేని, అందుబాటులో ఉండే ప్రజానాయకుడు కావాలి అంటే చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టో వివరిస్తూ ఇంటింటా ప్రచారం



సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు మినుకూరి శశిందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ కామారెడ్డి ఎమ్మెల్యేగా కల్వకుంట్ల చంద్రశేఖర రావుని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్ నరేందర్ రెడ్డి నరసింగరావు సురేందర్ రెడ్డి భూమిరెడ్డి యువకులు కాంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అచ్యుత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి జరగాలి.. గులాబీ జండా ఎగరాలి

గాంధారి (సూర్య ): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే గులాబీ జండా ఎగరాలని గాంధారి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సంజీవ్ యాదవ్ అన్నారు. మంగళవారం గాంధారి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి ఇంటికి తిరిగి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పింఛన్లు 5 వేలకు పెంచుతామణి, రైతు పంట పెట్టుబడి సహాయం కింద ఏడాదికి ఎకరానికి 16 వేలు ఇస్తామని, గృహినులకు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ప్రతి రేషన్ కార్డ్ కల్గిన కుటుంబానికి 5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. ఇవే కాకుండా ప్రకటించని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామని ప్రచారంలో ప్రజలకు సంజీవ్ యాదవ్ వివరించారు. ఆయన వెంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని..ఎమ్మెల్యేకు ఓట్లు వేయద్దు..

ఆర్మూర్ నవంబర్ 20 (సూర్య న్యూస్) నియోజకవర్గ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవన్నీ జీవన్ రెడ్డికి ఓట్లు వేయొద్దని సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు ఆరేపల్లి సాయిలు కోరారు. నిరుపేదలకు కేటాయించాల్సిన ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేసి ఎవరికి కాకుండా చేస్తాడని విమర్శించారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి కి ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.మంగళవారం ఆర్మూర్ పట్టణంలో సీపీఐ పార్టీ శాఖ సమావేశం ఏర్పాటు చేసి అరేపల్లి సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి రెండు సార్లు అధికారం కట్టబెడితే నీళు ్ళ.నిధులు.నియామకాలు అంటూ మాయమాటలు చెప్పి రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తు అప్పుల కుప్పలుగా రాష్ట్రాన్ని తయారు చేశారని విమర్శించారు.కమిషన్ల కోసం నీళ్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పజెప్పి నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకున్నానీ ఒక లక్ష ఇరవై వేళ కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృదా చేసి, ప్రతిపక్ష పార్టీలపై అసత్యపు ప్రచారాలు చేస్తూ మరోసారి తెలంగాణ ఓటర్లను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల సంగతి ఇలా ఉంటే.

తెలంగాణ రాష్ట్రంలో నిధుల విషానికి వస్తే ఇప్పటికే ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు దోచుకుని తింటున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో నియామకాల ప్రక్రియను గత పది సంవత్సరాల నుండి నిరుద్యో యువత ప్రాణాలతో కేసిఆర్ ప్రభుత్వం చెలగాటం ఆడుతూనే మరోసారి %దీ=ూ% పార్టీకి ఓట్లు వేయాలని అడగడానికి సిగ్గు వుండాలని ఆయన అన్నారు రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న.కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా.ఎలా ఓట్లు అడుగుతారని.ఆర్మూర్ నియోజక వర్గంలో జీవన్ రెడ్డికి పట్టం కట్టి అసెంబ్లీకి పంపిస్తే గుట్టలను సైతం మింగేసి ఒక్క డబుల్ బెడ్రం కూడా ఇప్పించలేదని నియోజక వర్గ ప్రజలు జీవన్ రెడ్డి నీ ఓడించి వినయ్ రెడ్డినీ బారి మెజార్టీతో గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో..మాదిరే లక్ష్మణ్.మౌలన్.బాలయ్య.శ్రీను. రహీం.పెరోజ్.శ్రీకాంత్.కిష్టయ్య.మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు

బలోపేతం చేసి, ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తీసుకువెల్లి హస్తం గుర్తుకే ఓటేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గడపగడపకు తీసుకెళ్లి ఇంటింటి ప్రచారం చేసి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు.

## సురేందర్ ప్రధాన అనుచరులు కాంగ్రెస్ లో చేరిక

గాంధారి (సూర్య ): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ ప్రధాన అనుచరులు గాంధారి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామారెడ్డి మండలం కాలభైరవ స్వామి ఆలయం చైర్మన్ భర్త, గాంధారి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బెజుగం సంతోష్ గుప్తా, గాంధారి సొసైటీ డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, ముదెల్లి సర్పంచ్ భర్త కృష్ణ గౌడ్ తో పాటు మరికొంత మంది నాయకులు మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో గత ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే సురేందర్ గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన ప్రధాన అనుచరులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం మండలంలో ప్రాధాన్యత సంచరించుకుంది.ఇది ఇలా ఉంటే మరో ఒకటి రెండు రోజుల్లో గాంధారి మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ ను వీడుతారానే ప్రచారం జరుగుతుంది. అప్రమత్తం అయిన ఎమ్మెల్యే సురేందర్ అనుచరులు పార్టీ పై అలిగిన నాయకులను బుజ్జగించే పనిలో ఉన్నట్టు సమాచారం.

## ఎడపల్లి మండలంలో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ఎడపల్లి, నవంబర్ 21(సూర్య న్యూస్)అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం పోచారం,జాన్కంపేట్ గ్రామాల్లో ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయేషా ఫాతిమా మాట్లాడుతూ...బిఆరెస్ హయాంలో బోధన్ నియోజకవర్గంకు ఎన్నో పథకాలు వచ్చాయని, ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయాని అన్నారు. గతంలో తెలంగాణా ఎలావుండేది ఇప్పుడెలా ఉందని, ఎన్నో అభివృద్ధి పనులతో దేశంలో తెలంగాణా ముందుందని అన్నారు.అన్నిపథకాలు ఇస్తూనే 24గంటల కరెంట్, భగీరథ నీటిని అందిస్తున్నమన్నారు. పథకాలనుఇచ్చే వారికి ఓటు వేయాలని గానీ ఇస్తామని చెప్పేవారికి ఓటు వేస్తే ఉన్న పథకాలు పోతాయని అన్నారు. ఒక్కసారి మీరందరూ అలోచించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్, ఎంపిటిసిలు పద్మ ముత్తన్న, గుంజరి మనిషా,నాయకులు నాగరాజు,సురేష్, ఇస్తారి, హింద్రాల రవి, భూమయ్య,షేక్



మహతాబ్,చాకలి భాస్కర్,కట్ట సుధాకర్,సయ్యద్ తాహెర్,అస్లాం ఖాన్,బెజ్జంకి రాంచందర్,బెజ్జంకి వెంకటేష్,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ లోకి సొసైటీ మాజీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్

ఎడపల్లి, నవంబర్ 21(సూర్య న్యూస్)ఎడపల్లి మండలం లోని జాన్కంపేట్ గ్రామ సొసైటీ మాజీ చైర్మన్, టీడీపీ మాజీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్ బిఆరెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో చిక్కెల లక్ష్మణ్ బిఆరెస్ పార్టీలో చేరగా ఆయనకు వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బిఆరెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షతులై బిఆరెస్ పార్టీలో చేరినట్లు లక్ష్మణ్ తెలిపారు.

## పిఆర్టియు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా అంబీర్ మనోహర్ రావు

కామారెడ్డి, నవంబర్ 21, సూర్య : కామారెడ్డి పట్టణంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో జరిగిన పిఆర్టియు తెలంగాణ కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా అంబీర్ మనోహర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనపాల లక్ష్మీ రాజం ను ఏక్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎలక్షన్ అధికారిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబీర్ మనోహర్ రావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు అన్ని పరిష్కరించాలని, అదేవిధంగా ఈ నెల 30 న జరిగే సాధారణ ఎన్నికల మరుసటి రోజు డిసెంబర్ 1వ తేదీన ఎన్నిక సిబ్బందికి సెలవు ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు నర్సింగరావు, ప్రభాకర్, లెనిన్, సురేందర్, ఆనంద్, శ్రీధర్ రావు, వెంకట్, నరేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఓ, ఏ.పీ.ఓల శిక్షణ తరగతులను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 21(సూర్య న్యూస్)ప్రస్తుత శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓపిఓలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ తరగతుల్లో అన్ని అంశాలను అర్ధమయ్యే రీతిలో వివరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. ఆర్మూర్ శాసనసభా నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సుబ్రాచక్రవర్తితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫెసిలిటేషన్ సెంటర్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేందుకు వీలుగా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. గోప్యతను పాటించేలా ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేశారా, పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన నిర్ణీత ఫారంలు, బ్యాలెట్ పేపర్లు సిద్ధంగా ఉంచారా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించారు. హాజరు పట్టికను తనిఖీ చేసి, శిక్షణ తరగతులకు గైర్హాజర్ అయిన పీ.ఓ, ఏ.పీ.ల నుండి కారణాలు అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఒక్కరు శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని పోలింగ్ విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ






### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నిజామాబాద్, నవంబర్ 21 (సూర్య న్యూస్) ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. రాష్ట్ర శాసనసభ –2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ అంశాలకు సంబంధించిన నివేదికలను అందించడంలో తాత్సారం చేయకుండా సకాలంలో పంపించాలని హితవు పలికారు. ఎనభై ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు వారివారి ఇళ్ల వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన కసరత్తులు గురించి ఆరా తీశారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని సీఈఓ సూచించారు. నూతన ఓటర్లకు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని హితవు పలికారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందిస్తూ, ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ రిటర్నింగ్ అధికారులు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే కర్ణాటక రావాలి.

## వేల్పూర్ చౌరస్తాలో రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు చర్చకు రావాలి.

## విమానంలో కర్ణాటకకు భద్రంగా తీసుకెళ్తా..

## - కర్ణాటక చిక్ బల్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్.



బాల్కొండ నవంబర్ 21(సుర్య న్యూస్)మంత్రి ప్రశాంత్ రెడ్డి కర్ణాటక లో పథకాలు అమలు కావడం లేదని ఇక్కడ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే వేల్పూరు చౌరస్తాలో చర్చకు వచ్చి కర్ణాటక రావాలని సవాల్ చేశారు కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్.నియోజవర్గంలో దోపిడీ చేసి కొట్ల రూపాయాలు సంపాదించిన ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తే చూస్తు ఊరుకోం అన్నారు.రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు వేల్పూరు చౌరస్తాలో తాను కూర్చుంటానని ప్రశాంత్ రెడ్డి అక్కడకు రావాలని సవాల్ చేశారు.తాము చేసిన పనుల మీద ఓట్లు అడిగే దమ్ము లేక పక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదని కాంగ్రెస్ 70 స్థానాలకు పైగా బంపర్ మెజారిటీతో గెలుస్తాం అని తెలిపారు.ముత్యాల సునీల్ కుమార్ గారు బంపర్ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తాం.





### -ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్.

బాల్కొండ సూర్య న్యూస్ ఆర్ సి నవంబర్ 21:- కమ్మర్పల్లి మండల కేంద్రం, ఉప్లూర్, నాగాపుర్, ఆర్ఆర్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15000 రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 సాయం అందిస్తామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు.నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.